తల్లీబిడ్డకు సంపూర్ణ పోషణ




గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు అందజేస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

- గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ
- అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఆరోగ్యకరమైన ఆహారం పంపిణీ

హుకుంపేట: మాతా శిశు సంరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు నిస్తున్నాయి. మహిళలు గర్భం దాల్చిన నుంచి నెలనెల వైద్య పరీక్షలు చేయడం, ఆరోగ్య జాగ్రత్తలు వివరించడం , అంగన్‌వాడి కేంద్రాల ద్వారా పౌష్టిక ఆహారాలు సరఫర చేయడం, రక్తహీనతతో బాధపడే వారికి ముందస్తుగానే వైద్యం చేస్తుండడంతో మండలంలో శిశుమరణాలు గణనీయంగా తగ్గుతున్నాయి. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రజా వైద్యం పట్ల పాలకులు తీవ్ర నిర్లక్ష్యం చూపారు. దీంతో వైద్యం అందక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇక అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండేది. కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఎటువంటి సేవలు అందేవి కావు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారంతో పాటు గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంది. మాతాశిశువు మరణాలు నివారణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తుండడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. వైఎస్సార్ సంపూర్ణ పోషన్ కిట్లను గర్భిణులు, బాలింతలకు అందజేస్తున్నారు. రాగిపిండి, బెల్లం, ఎండు ఖర్జూరం, వేరుశెనగ చెక్కీలు, గుడ్లు, బియ్యం, నూనె, పాలును ఇంటి వద్దకే అందజేస్తున్నాం. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తల చొరవతో గర్భిణులకు తరచూ వైద్య పరీక్షలు చేయించడం ప్రసవ సమయాలను గుర్తించి ముందస్తుగానే ఆస్పత్రుల్లో చేర్పిస్తున్నారు. బాలింతలు, గర్భిణులకు సక్రమంగా పౌష్టికాహారం పంపిణీతో పాటు గ్రామాల్లో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డాక్టర్ సేవల ద్వారా మందులు అందజేస్తున్నారు. మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలు–214, గర్భిణులు–573, బాలింతలు–650 ఉన్నాయి. ఇంటింటా పోషణ్ సరకులు అందుతుండడంతో సర్వత్రా గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పౌష్టికాహారంతో మేలు

గర్భిణిగా ఉన్నప్పుడు ప్రతీ నెల అంగన్‌వాడీ కేంద్రంలో ప్రభుత్వం అందించిన పౌష్టికాహారంతో నాకు ఎంతగానో మేలు జరిగింది. అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందించిన పాలు, గుడ్లు, చెక్కీలు, ఖర్జూరం వంటి పోషక ఆహారాలు విలువైన పదార్థాలు తీసుకోవడం వలన సుఖ ప్రసవం జరిగింది. అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది తరచూ పర్యవేక్షించారు. నాకు పుట్టిన బిడ్డతో పాటు ఆరోగ్యంగా ఉన్నాం.

– పాంగి రవళి, బాలింత, హుకుంపేట

జగనన్నకు కృతజ్ఞతలు



ప్రభుత్వం మాతాశిశు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోంది. వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు ద్వారా పౌష్టిక ఆహారం సరఫరా చేస్తోంది. రోజు రాగిపిండి జావ చేసుకుని తాగుతున్నాను. గర్భిణీల ఆరోగ్యం కోసం ఉచిత వైద్యంతో పాటు నాణ్యమైన ఆహారం అందిస్తున్నందుకు జగనన్నకు కృతజ్ఞత తెలుపుతున్నాను.

– కిల్లో దివ్య, గర్భిణి, గరుడాపల్లి, హుకుంపేట మండలం

ఆరోగ్యానికి ప్రాధాన్యం



ప్రభుత్వం మాతాశిశువుల ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తోంది. రక్తహీనత నివారణ, సుఖ ప్రసవం, ఆరోగ్యకర బిడ్డల జననం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు చెపట్టింది. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఇంటి వద్దకే పంపిణీ చేస్తున్నాం. ఆరోగ్యవంతమైన పిల్లలు జన్మిస్తున్నారు.

– బాలచంద్రమణిదేవి, సీడీపీవో, హుకుంపేట మండలం

క్లుప్తంగా

నేడు గ్రామాల్లో గడప గడపకు

వీఆర్ పురం : మండలంలోని తుమ్మిలేరు పంచాయతీలోని కొండేపూడి, తుమ్మిలేరు, కొల్లూరు, పోచవరం గ్రామాల్లో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు గురువారం తెలిపారు.పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయం కన్వీనర్లు, గృహసారధులు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

గూడెంకొత్తవీధి/వీఆర్ పురం: ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాలని జీకే వీధి ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, వీఆర్ పురం తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ చెప్పారు. ఆయా మండలాల్లో బూత్ లెవెల్ అధికారులు, రూట్ ఆఫీసర్లు, సచివాలయ సిబ్బందితో వారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆయా మండలాల్లో సిబ్బందితో మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో ఫోటోలు, పేర్లు, అడ్రస్‌లు తప్పులుంటే సరిచేయాలని సూచించారు. 80 ఏళ్ల పైబడి పోలింగ్ కేంద్రాలకు వెళ్లలేని వారికి ఇంటి వద్దనే ఓటు వినియోగించుకునే అవకాశాన్ని ఎన్నికల సంఘం నూతనంగా కల్పించిందన్నారు.దీనిపై ప్రచారం చేయాలన్నారు.

ఓటు హక్కుపై అవగాహన


ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

వై.రామవరం: రానున్న ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగించుకోవాలని ఎస్ఐ ఎం.సంతోష్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో ఓటు హక్కు ప్రాధాన్యతపై గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి అందరూ సహకరించాలని కోరారు. అడిషనల్ ఎస్ఐ కె.రాంబాబు, సిబ్బంది, సీఆర్‌పీఎఫ్ డి42 బెటాలియన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చేతి బోరు పనులకు శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న ఎంపీటీసీ లలితదేవి

అరకులోయ రూరల్: మండలంలో గన్నెల పంచాయతీ కేంద్రంలో స్థానిక ఎంపిటీసీ సభ్యురాలు లలితదేవి సుమారు రూ.2లక్షల వ్యయంతో తాగునీటి బోరు నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. కార్యదర్శి రాజేంద్రప్రసాద్, నాయకులు హరి, పంచాయతీ కన్వీనర్లు, గృహసారథులు హరి, సోనియా, సుమన్, మోహన్, విజయ్ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ శేషిరెడ్డి

కూనవరం: కోతులగుట్ట ప్రభుత్వ ఆస్పత్రిలో(సీహెచ్‌సీ) డెర్మటాలజిస్టుగా డాక్టర్ టీవీ శేషిరెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం రంపచోడవరం ఏరియా ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న శేషిరెడ్డిని విలీన మండలాల్లో చర్మ వ్యాధుల నిపుణులు లేనందున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇక్కడికి బదిలీ చేశారు.

లైసెన్స్ లేని ఆయుధాలుంటే అప్పగించండి

వై.రామవరం/రాజవొమ్మంగి/అనంతగిరి: రానున్న ఎన్నికల నేపథ్యంలోని శాంతిభద్రతకు విఘాత కలగకుండా పోలీసు శాఖ ముందస్తు చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ఎవరివద్దనైనా నాటు తుపాకులు, లైసెన్స్ లేని ఏ విధమైనా ఆయుధాలుంటే సంబంధిత పోలీసుస్టేషన్‌లో స్వచ్ఛందంగా అప్పగించాలని పోలీసు ఉన్నతాధికారులు ఆదేశించినట్టు వై.రామవరం సీఐ రవికుమార్, రాజవొమ్మంగి, అనంతగిరి ఎస్ఐలు వెంకయ్య, రాము తదితరులు విలేకరులకు తెలిపారు. పోలీసుస్టేషన్‌లకు ఆయుధాలు, నాటుతుపాకులు అందించిన వారి పేర్లు, వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. అప్పగించకుండా ఎవరైన లైసెన్స్ లేని ఆయుధాలతో పట్టుబడితే వారిపై కేసులు నమోదుచేసి, చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు సజావుగా సాగేలా ప్రజలంతా సహకరించాలని కోరారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం


రచ్చబండను ప్రారంభిస్తున్న అరకు సమన్వయకర్త రేగం మత్స్యలింగం, ఎంపీపీ రాజుబాబు

హుకుంపేట: గిరిజన గ్రామాలభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని అరకు అసెంబ్లీ సమన్వయకర్త రేగం మత్స్యలింగం అన్నారు.మండల కేంద్రంలో సతకంపట్టు వద్ద పంచాయతీ నిధులతో నిర్మించిన రచ్చబండను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో లేని విధంగా జగనన్న ప్రభుత్వంలో గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి పథకాలతో పాటు రచ్చబండ తదితర అభివృద్ధి కార్యక్రమలు చేపడుతుందన్నారు. ఎంపీపీ కూడా రాజుబాబు, సర్పంచ్ సమిడ వెంకటపూర్ణిమ, ఎంపీటీసీ సభ్యురాలు రమ, వైస్ సర్పంచ్ గోవింద్, మాజీ వైస్ ఎంపీపీ బత్తిరి రవిప్రసాద్, నాయకుడు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యంతో చదివితే ఉత్తమ ఫలితాలు


ప్లాంకులు, పెన్నులతో విద్యార్థులు, చిత్రంలో ఎంపీపీ అనూషదేవి, ట్రస్ట్ చైర్మన్ సురేష్ కుమార్

చింతపల్లిరూరల్: స్థానిక గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో డాక్టర్ వై.ఎస్.ఆర్.టి.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సహాయంతో పదో తరగతి విద్యార్థులకు ప్లాంకులు, పెన్నులను గురువారం ఎంపీపీ అనూషదేవి, ట్రస్టు చైర్మన్, వైఎస్సార్‌సీపీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తెడబారిన సురేష్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యంతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని సూచించారు. మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి, హెచ్‌ఎం పండన్న, వార్డేన్ గణేష్, ఉపాధ్యాయులు కొండలరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావసరాలను గుర్తించాలి


ఎంపీటీసీ సభ్యులకు సామగ్రి అందజేస్తున్న ఎంపీపీ ఉషారాణి, ఎంపీడీవో వెంకటేష్

అరకులోయరూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీ గ్రాంట్ నిధులు రూ.31.90లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన ఆక్సిజన్ సిలిండర్లు, స్ప్రేయింగ్ మిషన్లు, డస్ట్‌బిన్‌లు, ఎల్ఈడీ వీధి దీపాలు తదితర వస్తువులను ఎంపీటీసీ సభ్యులకు ఎంపీపీ ఉషారాణి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజావసరాలను గుర్తించాలని, సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అరకు ఎంపీ గొట్టేడి మాధవి నిధుల నుంచి కొనుగోలు చేసిన ఆయా వస్తువులను ప్రజలకు ఉపయోగపడేలా చూడాలన్నారు. ఎంపీటీసీ సభ్యులు దురియా ఆనంద్‌కుమార్, శత్రుగున్, రామచందర్, నాయకులు నర్సింహమూర్తి, కృష్ణ, రామ్మూర్తి, బాలు, నొటో పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే అందరి లక్ష్యం


టీడీపీ మాజీ వైఎస్ సర్పంచ్ దేవాచారి, వార్డు సభ్యుడు మాల్లన్నకు వైఎస్సార్‌సీపీ కండవా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న విశ్వేశ్వరరాజు


మురాదారి వీధిలో పర్యటిస్తున్న ఎంపీటీసీ సభ్యురాలు ధారలక్ష్మి, నేతలు


వంతాలలో గ్రామస్తులతో పాడేరు సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వరరాజు


హుకుంపేటలో నాయకులతో మాట్లాడుతున్న అరకు అసెంబ్లీ సమన్వయకర్త రేగం మత్స్యలింగం, పార్టీ పరిశీలకురాలు శోభ హైమవతి


చిలకలగెడ్డలోని ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


దొరవలసలో సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న నాయకుడు శెట్టి అప్పాలు తదితరులు


జర్రిపాడ గ్రామంలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ సీతమ్మ, నేతలు


కొత్తపల్లిలో ప్రచారం చేస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్, నేతలు

జి.మాడుగుల: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలతోనే పొత్తు పెట్టుకొని ఎన్నికలకు వెళ్తుంటే జెండాలతో చంద్రబాబు జతకడుతున్నారని వైఎస్సార్‌సీపీ పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వరరాజు అన్నారు. మండలంలోని గడుతూరు, సొలభం, వంతాల, పెదలోచలి పంచాయతీల్లోని గ్రామాల్లో ఆయన గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ గెలుపే అందరి లక్ష్యమన్నారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత సీఎం జగనన్నకే దక్కిందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజా సంక్షేమ సారధి జగనన్నకు అండగా నిలిచి వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను అభ్యర్థించారు. కుట్ర రాజకీయాలు చేస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీలకు గుణపాఠం చెప్పాలన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు మత్స్యకొండంనాయుడు, జెసీఎస్ కన్వీనర్ కళ్యాణం, రాష్ట్ర ఎస్టీ సెల్ జాయింట్ కార్యదర్శి కూడా సురేష్‌కుమార్, ఎంపీటీసీ సభ్యుడు కూడా చిన్నారావు, సర్పంచులు కిముడు రాంబాబు, మసాడి గంగరాజు, వంతాల రాంబాబు, నాయకులు సోమలింగం, చిట్టిబాబు, మత్స్యంనాయుడు, పండన్న, దేముళ్లునాయుడు, మన్మథరావు, అప్పారావు, మత్స్యకొండబాబు, వలసయ్య, వెంకటరమణ, లక్ష్మినాయుడు, జిల్లా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు పని చేయాలని అరుకు అసెంబ్లీ సమన్వయకర్త రేగం మత్స్యలింగం, అసెంబ్లి పార్టీ పరిశీలకులురాలు శోభ హైమవతి అన్నారు. మండల కేంద్రంలో వారు పార్టీ శ్రేణులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తు ప్రభుత్వం చెస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలన్నారు. గ్రామాల్లో కన్వీనర్లు, గృహసారధులు, కార్యకర్తలతో సమష్టిగా పనిచేస్తు పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఎంపీపీ కూడా రాజుబాబు ,మండల పార్టీ అధ్యక్షుడు కొండబాబు, విద్యార్థి విభాగ రాష్ట్ర కార్యదర్శి భూషణ్, జేసీయస్ మండల ఇన్‌చార్జి కె.రామకృష్ణ, నాయకులు రవిప్రసాద్, యాసీన్, ధర్మయ్యదొర, కోటిబాబు, అనిల్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి/అరకులోయ రూరల్/ముంచంగిపుట్టు/జీకే వీధి/చింతపల్లి రూరల్: మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమంలో భాగంగా అనంతగిరి, అరకులోయ, ముంచంగిపుట్టు, గూడెం కొత్త వీధి, చింతపల్లి ప్రాంతాల్లో మండల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు గురువారం గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, జగనన్న ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వివరించారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందజేస్తోందన్నారు. పేదల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలను అమల్లోకి తీసుకొచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యవతి, దాశరి ధారలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు మితుల, గణపతి, కమల, సుబ్బలక్ష్మీ, మండల పార్టీ అధ్యక్షులు రేగ బోయినస్వామి, శెట్టి అప్పాలు, సర్పంచులు బాబూరావు, నీలకంఠం, కన్వీనర్లు నవీన్, కొండలరావు, నూకరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూర్యనారాయణ, పీఏసీఎస్ అధ్యక్షుడు వి.అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శులు లక్ష్మణ్‌రావు, గంగులు, డానియేలు, నేతలు వెంకటరావు,గోపాల్, శత్రుగున్, రాంచందర్ ,రామ్మూర్తి, రాంబాబు, రామరావు, ఏల్లేష్, నర్సింగ్, లక్ష్మీనారాయణ, కృష్ణ, అప్పారావు, పద్మరావు, తిరుపతి, సన్యాసిరావు, జగబంధు,త్రినాథ్, రాంప్రసాద్, పులిరాజు, దాసు, పిత్ బాష్, భాగత్‌రామ్, బాజ్జీ, తదితరులు పాల్గొన్నారు.

వంచంగిలో ఫ్యామిలీ డాక్టర్ సేవలు

రాజవొమ్మంగి: మండలంలోని వంచంగి గ్రామంలో గురువారం ఫ్యామిలి డాక్టర్ వైద్య శిబిరంలో 45 మందికి వైద్య సహాయం అందజేసినట్టు జడ్డంగి పీహెచ్‌సీ వైద్యాధికారి నాగార్జున చెప్పారు. వీరిలో 8 మంది సుగర్, 12 మంది బీపీ పేషెంట్లు ఉన్నారని, వారికి పరీక్షలు చేసి అవసరమైన మందులు ఇచ్చామన్నారు. ఎంఎల్‌హెచ్‌పీ సరస్వతి, హెచ్వీ చిన్నయమ్మ, ఏఎన్ఎంలు నూకరత్నం, లక్ష్మి 104 సిబ్బంది పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు

మారేడుమిల్లి : 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు ఉచితంగా 25 శాతం సీట్లు కేటాయించనున్నట్టు ఎంఈవో మండల విద్యాశాఖధికారి బి.తమ్మారావు గురువారం ఓ ప్రకటనలో లె లిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రిమ ప్రారంభమైయిందని, ఈనెల 25 తేదీ వరకు సమీప పాఠశాలల్లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఏప్రిల్ ఒకటోవ తేదిన లాటరీ పద్ధతితో అర్హులైన వారి తొలి జాబిత విడుదల చేస్తామని వెల్లడించారు. ఏప్రిల్ 2 నుంచి 10 వరకు అడ్మిషన్లు ప్రక్రియ చేపట్టి, ఏప్రిల్ 15న లాటరీ ద్వారా రెండోవ లిస్ట్ ప్రకటిస్తారని పేర్కొన్నారు. ఏప్రిల్ 16 నుంచి 23 వరకు వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు అడ్మిషన్లు ఖరారు చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహిళా సాధికారత సాధించాలి


జెడ్పీటీసీ బేబీరత్నం, వైస్ ఎంపీపీ గంగాదేవీలను సన్మానిస్తున్న యూటీఎఫ్ నాయకులు

గంగవరం: స్థానిక బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ మహిళా కన్వీనర్ ఎస్సార్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో మండల మహిళా అధ్యక్షురాలు ఎల్.రుక్మిణి దేవి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా ముగిశాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జెడ్పీటీసీ సభ్యురాలు బేబీరత్నం, వైస్ ఎంపీపీ-2 గంగాదేవి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మహిళా సాధికారత సాధించాలన్నారు. వేడుకల్లో భాగంగా మహిళా ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. అంగన్‌వాడీ వర్కర్ వి.రమణమ్మ, హెచ్‌ఎం ఝాన్సీహేన్సస్‌లను ఘనంగా సన్మానించారు. యూటీఎఫ్ నేతలు రాంబాబు దొర, బొజ్జిదొర, కృష్ణ, లక్ష్మి, సునీతకుమారి, స్వరాజ్యలక్ష్మీ, ఉమాదేవి, లక్ష్మి పాల్గొన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం


అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

చింతపల్లిరూరల్: పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ముత్యాలమ్మతల్లి వీధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయ కుమారి మాట్లాడుతూ పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. మహిళల్లో రక్తహీనత, చిన్నారుల్లో ఎదుగుదల వంటి సమస్యలు లేకుండా రోజూ పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ పోషణ్ కిట్‌లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధులపై అవగాహన


వరల్డ్ కిడ్నీ డే సందర్భంగా కేక్ కట్ చేస్తున్న డాక్టర్ లక్ష్మి

చింతూరు: స్థానిక ఏరియా ఆస్పత్రిలో అపోలో డయాలిసిస్ కేంద్రం ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోటిరెడ్డి మాట్లాడుతూ కిడ్నీల రక్షణకు ప్రతి రోజూ 2 నుంచి 3 లీటర్ల నీటిని తాగాలని సూచించారు.కిడ్నీ వ్యాధులపై అవగాహన అవసరమన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం ప్రభుత్వం చింతూరు ఏరియా ఆస్పత్రిలో డయాలిసిస్ కేంద్రం ఏర్పాటు చేశామని, అవసరమైన రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డయాలిసిస్ కేంద్రం మేనేజర్ ఉమామహేష్, అభిరాం సిబ్బంది పాల్గొన్నారు.

రంపచోడవరం: రంపచోడవరం ఏరియా ఆస్పత్రిలో గురువారం వరల్డ్ కిడ్నీ డే నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఏరియా ఆవరణలో ఉన్న అపోలో డయాలిసిస్ ఇనిస్టిట్యూట్‌లో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.లక్ష్మి కేక్ కట్ చేశారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ కిడ్నీ పనితీరు, జీవన విధానం, ఆహారపు అలవాట్లు గురించి వివరించారు. మేనేజర్ మనీష్, ఆస్పత్రి కౌన్సిలర్ వాసు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం - చింతపల్లి, అన్నవరం, పెదబరడ & లంబసింగి

రేఖా నెంబర్ 16/2023/పి.ఎస్. తేది: 14-03-2024

టెండరు ప్రకటన

1. అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి మండలం, చింతపల్లి పంచాయతీ, చింతపల్లి గ్రామం నందు జరుగు వారపు సంతకు **తేది: 18.03.2024న సమయం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు** టెండర్లు స్వీకరించబడును. **అదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు** టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. సర్పంచ్ మరియు విస్తరణ అధికారి సమక్షంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సంత ఆశీలు పాట జరుపబడును.
2. అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి మండలం, చింతపల్లి పంచాయతీ, పెదబరడ గ్రామం నందు జరుగు వారపు సంతకు **తేది: 18.03.2024న సమయం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు** టెండర్లు స్వీకరించబడును. **అదేరోజు 11.30 గంటలకు** టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. సర్పంచ్ మరియు విస్తరణ అధికారి సమక్షంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సంత ఆశీలు పాట జరుపబడును.
3. అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి మండలం, చింతపల్లి పంచాయతీ, అన్నవరం గ్రామం నందు జరుగు వారపు సంతకు **తేది: 19.03.2024న సమయం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు** టెండర్లు స్వీకరించబడును. **అదే రోజు 11.30 గంటలకు** టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. సర్పంచ్ మరియు విస్తరణ అధికారి సమక్షంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సంత ఆశీలు పాట జరుపబడును.
4. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం, చింతపల్లి పంచాయతీ, లంబసింగి గ్రామం నందు జరుగు వారపు సంతకు **తేది: 19.03.2024న సమయం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు** టెండర్లు స్వీకరించబడును. **అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు** టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. సర్పంచ్ మరియు విస్తరణ అధికారి సమక్షంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సంత ఆశీలుపాట జరుపబడును.

వ.నెం.	విషయం	కాలపరిమితి	సమయం
1	చింతపల్లి గ్రామ పంచాయతీ చింతపల్లి గ్రామం నందు జరుగు వారపు సంతకు ఆశీలు వసూలుకై	01-04-2024-25	తేది 18.03.2024న సమయం మధ్యాహ్నం 2 గంటలకు
2	పారిశుధ్య కార్మికులు 11 మంది, డ్రైవర్లు 2, విద్యుత్ ఆపరేటర్ 1 మరియు మంచి నీటి సరఫరా 2	01-04-2024-25	తేది 18.03.2024న సమయం మధ్యాహ్నం 2 గంటలకు
3	పెదబరడ పంచాయతీ లోతుగడ్డ జంక్షన్ గ్రామం నందు జరుగు వారపు సంతకు ఆశీలు వసూలుకై	01-04-2024-25	తేది 18.03.2024న సమయం ఉదయం 11 గంటలకు
4	లంబసింగి పంచాయతీ లంబసింగి గ్రామం నందు జరుగు వారపు సంతకు ఆశీలు వసూలుకై	01-04-2024-25	తేది 19.03.2024న సమయం మధ్యాహ్నం 2 గంటలకు
5	అన్నవరం పంచాయతీ అన్నవరం గ్రామం నందు జరుగు వారపు సంతకు ఆశీలు వసూలుకై	01-04-2024-25	తేది 19.03.2024న సమయం ఉదయం 11 గంటలకు

గమనిక: టెండర్లలో పాల్గొనువారు ఆయా గ్రామ పంచాయతీ నివాసులై ఉండవలెను. సంబంధించిన షరతులు, నిబంధనలను మిగిలిన ఇతర వివరముల కొరకు టెండర్లు తేదీకి ముందుగా వేలంపాటలో పాల్గొనువారు గ్రామ పంచాయతీ కార్యాలయపు పనిదినములలో సంప్రదించగలరు. ఏ కారణం చేతనైనా ఆమోదించడానికి లేదా తిరస్కరించడానికి గ్రామ పంచాయతీ అధికారులకు పూర్తి అధికారం కలదు.

సం/- పంచాయతీ కార్యదర్శి,
చింతపల్లి, అన్నవరం, పెదబరడ & లంబసింగి,
చింతపల్లి మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా